# H - 13

# సర్వశిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్
## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016-2017
## 4వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ........................................ సమయం : 2.30 గం॥లు

క్రమ సంఖ్య : ........................................ మార్కులు : 50

| విద్యా ప్రమాణం | వినడం మాట్లాడడం | చదవడం మౌఖికం | చదవడం రాయడం | స్వీయ రచన | సృజనాత్మకత పదజాలం | భాషాంశాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 5 | 5 | 10 | 15 | 5 | 10 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

### మౌఖిక పరీక్ష

**I. వినడం - మాట్లాడడం. (5 మార్కులు)**

ఆమె ఆంగ్ల కవయిత్రిగా మంచి పేరు సంపాదించింది. పెద్దల ప్రశంస అందుకొని, భారతదేశ కవికోకిల (నైటింగేల్) అని గొప్ప పేరు పొందింది. ఆమె సరోజిని నాయుడు. 1879 లో ఫిబ్రవరి నెల 13న హైద్రాబాద్‌లో జన్మించింది. తండ్రి అఘోరనాథ చటోపాధ్యాయ. తల్లి పేరు వరద సుందరీదేవి. ఆమె భర్త సుప్రసిద్ధ వైద్యుడు మేజర్ జెనరల్ ముత్యాల గోవిందరాజుల నాయుడు. ఆమె దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు.

1. క్రింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

1. పై పేరా ఎవరి గురించి చెబుతోంది.

2. సరోజిని నాయుడు గారికి గల గొప్ప పేరేమిటి ?

3. సరోజిని గారి జన్మస్థలం ఏది ?

4. గోవింద రాజుల నాయుడి గారి వృత్తి ఏమిటి ?

5. కవయిత్రిగా ఏ భాషలో రచనలు చేసింది.

II. ధారాళంగా చదవడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం.

**మౌఖిక పరీక్ష (5 మార్కులు)**

2. క్రింది పేరాను చదవండి. గీత గీసిన పదాలు తారుమారై వున్నాయి. వాటిని ఉండవల్సిన చోట ఉంచి చదివి వినిపించండి.

ఒక చవితినాడు వినాయకుడు దేవతల పూజలందుకొని చంద్రుడు వస్తున్నాడు. దారిలో వినాయకుని బాణ పొట్టను చూసి పురాణాలు నవ్వాడట. దానికి కోపించిన పార్వతీ దేవి చవితినాడు చంద్రుణ్ణి చూసిన వారు పూజాక్షతలు వస్తాయని శపించింది. దానికి భయపడిన మనులు, దేవతలు తిరిగి చేయమని కోరారు. పూజచేసి నీలాపనిందలు తలపై ఎవరు చల్లుకుంటారో వారికి ఎలాంటి నీలాపనిందలు రావని చెప్పినట్లు శాపపరిహారం చెబుతున్నాయి.

**రాత పరీక్ష (10 మార్కులు)**

3. ఖాళీలను పూరించండి. 3

అ) సమర్థంగా పని చేసే వాణ్ణి .................................. అంటారు.

ఆ) తెలివి లేని వాణ్ణి .................................. అంటారు.

ఇ) అందరికీ ఆదర్శంగా నిలిస్తే .................................. అంటారు.

4. గేయం ఆధారంగా క్రింది గేయ పదాలను సరైన క్రమంలో రాయండి. 2

క్రీడించు నీయండ - ప్రియమైన జెండా
మూడు రంగుల తోడి - ముచ్చట గూడి
తోడు నీడయు - ధర్మ చక్రమ్ము గూడి.

Contd on 3rd Page....

5. క్రింది పదాలు చదవండి. అవి వేటి గురించి చెబుతున్నాయో రాయండి. 5

1. పల్లెకీ అందం ..............................
2. నెమరు వేస్తాయి ..............................
3. ముక్కు చిత్రంగా వుంది ..............................
4. దోరగా పండిన ..............................
5. రాగాలు తీస్తాయి ..............................

III. రాయడం / స్వీయరచన.

అ) ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానిని 5, 6 వాక్యంలో సమాధానం రాయండి ?

1. తిమ్మరుసు ఎలాంటి వాడు ? 5, 6 వాక్యాలు రాయండి. 5

"ప్లాస్టిక్ వస్తువులు వాడటం పర్యావరణానికి హానీకరం" దీని గురించి నీవు ఏమి అనుకొంటున్నావో 5 వాక్యాలు రాయండి.

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాల్ని 1, 2 వాక్యాలలో రాయండి ? 5 × 2 = 10

1. పరమానందయ్య శిష్యులు చేసిన తెలివి తక్కువ పని ఏమిటి ?

2. వర్షాలు వలన కలిగే లాభాలు రాయండి ?

3. మన జెండా వీరుల త్యాగానికి గుర్తు అని ఎలా చెప్పగలవు.

4. కల రాక ముందు ప్రజ్ఞ ఏమి చేసింది ?

5. "రైతును దేశానికి వెన్నుముక" అంటారు. ఎందుకు ?

IV. సృజనాత్మకత. (5 మార్కులు)

అ) క్రింది గేయాన్ని పొడిగించండి. 3

కోకిలమ్మ పాడగలదు
కమ్మని పాట
చిలుకమ్మ పలుక గలదు
తియ్యని మాట
..............................
..............................
..............................

ఆ) వినాయకుని గురించి సొంతంగా చిన్న పాట రాయండి. (పొడిగించండి) 2

ఉదా :- ముద్దు ముద్దు గణేశా,
ముచ్చటైన గణేశా,
పెద్ద బొజ్జ గణేశా,
..............................
..............................

V. భాషాంశాలు - పదజాలం. (10 మార్కులు)

1. బహువచనాలు 2

ఆశ్రమం ........................ గుడి ........................

2. క్రింది వాక్యాలు చదవండి, గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి. 3

అ) పక్షులు వినువీధిలో ఎగురుతున్నాయి.

ఆ) భగీరథుడు గంగను భూమికి తేవడం ద్వారా "ఖ్యాతిని" పొందాడు.

ఇ) రవీంద్రనాథ్ ఠాగూర్ నోబెల్ బహుమతి పొందడం ద్వారా 'విశ్వవిఖ్యాతి' పొందాడు.

3. విశేషణ పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి. 3

అ) తెలివైన ..............................

ఆ) వేగంగా ..............................

ఇ) పొడవైనా ..............................

4. క్రింది వాక్యాలలో క్రియాపదాలను గుర్తించి గీత గీయండి. 2

అ) వహీదా బొమ్మలు చేసింది.

ఆ) అనన్య చక్కగా పాడింది